# విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

శనివారం 08 జూన్ 2024 | 8 పేజీలు


# ప్రశాంతంగా ఎన్నికలు

- ఎన్నికలు నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు
- జిల్లాలో శాంతియుతంగా ఎన్నికల ప్రక్రియ
- జిల్లా వ్యాపితంగా 16లక్షల 13వేల 255 మంది ఓటర్లు సద్వినియోగం
- రూ.7.22 కోట్ల విలువైన సామాగ్రి సీజ్
- కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ గరుడ్ సుమిత్ సనీల్ వెల్లడి

**విశాలాంధ్ర-ఒంగోలు :** జిల్లాలో సాధారణ ఎన్నికలు - 2024 ప్రక్రియ ప్రశాంతంగా, శాంతియుతంగా, విజయవంతంగా పూర్తి చేసేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏఎస్ దినేష్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని స్పందన హాల్లో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, జిల్లా ఎస్ పి.గరుడ్ సుమిత్ సునీల్‌తో కలసి పాత్రికేయుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ, జిల్లాలో జరిగిన సార్వత్రిక ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రజలు, ఎన్నికల అధికారులు, జిల్లా అధికారులు, మీడియా మిత్రులు, ఎన్నికల పరిశీలకులు, ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మార్చి నెల 16వ తేదీన ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి జూన్ 4వ తేదీ కౌంటింగ్ ప్రక్రియ పూర్తి అయ్యేంత వరకు ఎన్నికల నిర్వహణలో వివిధ శాఖల అధికారుల సహాయ సహకారాలు, భాగస్వామ్యం మరువలేనిదన్నారు. కౌంటింగ్ ప్రక్రియ సజావుగా, ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని, సమిష్టి కృషితో ఎన్నికలను పారదర్శకంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ ప్రక్రియను నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అందరు అధికారులు, పోలీస్ అధికారులు సమన్వయంతో ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లాలో స్వీప్ కార్యక్రమం ద్వారా ఓటు హక్కు అవగాహనా కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టడంతో జిల్లాలో 88.52 శాతం ఓటింగ్ ఉండదని నమోదు కావడం సంతోషకరమన్నారు. జిల్లాలో మొత్తం

మిగతా 2 లో ...

## నారా లోకేష్‌ను కలిసిన 'ఉగ్ర'

**విశాలాంధ్ర-కనిగిరి :** తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్‌ను శుక్రవారం కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత తొలిసారి మర్యాద పూర్వకంగా కలిశారు. 'ఉగ్ర' మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెలుసుకుని వారికి అండగా ఉండేందుకు యువగళంతో రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేసి టీడీపీ కార్యకర్తలు, అభిమానులలో ఉత్సాహం నింపి రాష్ట్రంలో టీడీపీ విజయంలో ప్రధాన భూమిక పోషించారని కొనియాడారు. మంగళగిరి ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలు పొందినందుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నారా లోకేష్ కనిగిరిలో జరిగిన ఎన్నికల ఫలితాల గురుంచి అడుగు తెలుసుకున్నారు.

### మాజీ ఎమ్మెల్యే 'కోన' ఇంటి వద్ద ఉద్రిక్తత

2లో

## లంచం అడిగితే నాకు చెప్పండి

- ప్రజలకు సేవ చేసేందుకే అధికారులు
- ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ
- కర్లపాలెంలో వేగేశనకు ఘనస్వాగతం

**విశాలాంధ్ర - కర్లపాలెం :** అధికారులు ఎవరైన ఏదైనా పని చేసేందుకు లంచం అడిగితే సమయం ఏదైనా తనకు సమాచారం ఇవ్వాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ ప్రజలను కోరారు. ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం కర్లపాలెంలోని పార్టీ కార్యాలయంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. దాస్‌నగర్, కర్లపాలెం ఐలాండ్ సెంటర్లో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐలాండ్ సెంటర్లో టపాసులు పేల్చుతూ యువత కేరింతలు కొట్టారు. మా ప్రజా నాయకుడు వేగేశన అంటూ నినాదాలు చేశారు. ఐలాండ్ సెంటర్ నుంచి గణపవరం పార్టీ కార్యాలయం వరకు భారీ ర్యాలీగా వెళ్లారు. పార్టీ కార్యాలయంలో మహిళలు హారతులు ఇచ్చారు. పలువురు వేగేశనను పూలమాలలు దృశాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వేగేశన మాట్లాడుతూ అధికారులు ప్రజలకు సేవ చేసేందుకు ప్రభుత్వం జీతాలు ఇస్తుందని

మిగతా 2 లో ...

# అడుగంటుతున్న తాగునీటి చెరువు

- రోజువారి తాగునీటికి తీవ్ర అంతరాయం
- మురుగు డ్రైనేజీల్లోనే తాగునీటి పైపుల ఇంటి కనెక్షన్లు
- కలరా వస్తుందని పట్టణ ప్రజలు కలవరింత
- ఇబ్బందులు పడుతున్న పట్టణ ప్రజలు
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు

**విశాలాంధ్ర - రేపల్లె :** వేసవికాలం వచ్చిందంటే రేపల్లె పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తుతూ ఉంటుంది. పట్టణ జనాభా గణనీయంగా పెరిగిపోవడంతో తాగునీటి కనెక్షన్లు కూడా పెరిగిపోయాయి. గత 50 సంవత్సరాలు క్రితం పట్టణ జనాభా 30 వేల మంది ఉంటే ఇప్పుడు అదే జనాభా పట్టణములో లక్షమంది పట్టణంలో నివసిస్తున్నట్లు సమాచారం. 30 సంవత్సరాల క్రితం పట్టణ ప్రజల తాగునీటి కోసం నిర్మించిన ఆ తాగునీటి చెరువే తప్పా పట్టణ ప్రజల పెరుగుదలను దృష్టిలో పెట్టుకొని ప్రజా ప్రతినిధులుగాని, అధికారులు గానీ మరో చెరువును రూపొందించాలనే ప్రణాళిక లేకపోవటం విచారకరం. గతంలో రెండు పూటలా పట్టణ ప్రజలకు వారి కనెక్షన్ల ద్వారా, పబ్లిక్కు కుళాయిల ద్వారా తాగునీటిని సమృద్ధిగా విడుదల చేసేవారు.తాగునీటి చెరువు పట్టణానికి సుమారుగా ఐదు ఆరు కిలోమీటర్ల దూరంలో రేపల్లె మండలం అరవపల్లి పంట కాలువ ప్రక్కనే పక్కనే ఉంది. రేపల్లె పట్టణానికి ఇసుకపల్లి 16వ వార్డు చివరి శివారు భట్టిప్రోలు మెయిన్ డ్రైన్ ప్రక్కనే గత రెండు సంవత్సరాలుగా ఇక్కడ మూడు వేల మంది లబ్ధిదారులకు పక్కా గృహాలు నిర్మించి జగనన్న కాలనీగా నామకరణం చేశారు.ఇక్కడ జనాబే మూడు, నాలుగు, వార్డులకు కలిపితే ఎంత జనాభా ఉంటారో ఈ జగనన్న కాలనీలోనే అంత జనాభా ఉన్నారు. వీరికి మున్సిపల్ తాగునీరు సదుపాయం లేదు.చెరువులోని తాగునీరు చివరి దశకు రావటంతో చెరువు వద్ద బోర్లు వేయించి ఆ బోరు నీటిని తాగునీటిగా సరఫరా చేస్తున్నారు.బోరు నీరు,స్వచ్ఛమైన చెరువు నీరు కలిపి వేయడంతో తాగునీరు చవాకులుగా మారాయి. 5మోటార్ల ద్వారా భూగర్భ జలాలను విడుదల చేయవలసిన పరిస్థితి ఇక్కడ ఏర్పడింది. ఐదు మోటార్లకుగాను ప్రస్తుతం రెండు మోటార్లు మాత్రమే పని చేస్తున్నాయి. మూడు మోటార్లు మొరాయించటం వలన ప్రతిరోజు

మిగతా 2 లో ...

## మాజీ ఎమ్మెల్యే కోన ఇంటి వద్ద ఉద్రిక్తత

విశాలాంధ్ర - బాపట్ల : మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి ఇంటి వద్ద శుక్రవారం రాత్రి ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. కోన ఇంటి సమీపంలో టీడీపీ నాయకుడు మొక్కు చెల్లింపులో తాజా ఎమ్మెల్యేగా వేగేశన నరేంద్రవర్మ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ నేపథ్యంలో వేగేశనకు ఘన స్వాగతం పలికేందుకు ప్రజలు అధిక సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. కోన ఇంటి ముందు భారీస్థాయిలో టపాసులు పేల్చుతూ యువత నృత్యం చేస్తూ నినాదాలు చేశారు. దీంతో పోలీసులు అధిక సంఖ్యలో వచ్చి కోన ఇంటి ముందుకు వలయంగా ఏర్పాడ్డారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకపోవటంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

## విద్యా దీవెన, వసతి దీవెన హాస్టల్ అడ్మిషన్‌లపై సమీక్ష

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం మండలంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో విద్య దీవెన, వసతి దీవెన, హాస్టల్ అడ్మిషన్‌లపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమం మార్కాపురం ఏ యస్ డబ్లూ అరుణ కుమారి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో వున్న యస్సీ ఎస్టీ బీసీ పరిసర ప్రాంతాలలో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టాలన్నారు. చదువుకొనే ఉత్సాహం వుండి కుటుంబాలకు దూరంగా వుండే 3 వతరగతి నుండి 10 తరగతి విద్యార్థులు ఈ వసతి గృహాలను వినియోగించుకోవాలని సూచించారు. గ్రామ సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్‌లు గ్రామాల్లో అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళ వసతి గృహ నిర్వాహకురాలు లక్ష్మీ,యస్సీ వసతి గృహ నిర్వాహకులు దారా శ్రీను,గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## అడుగంటుతున్న తాగునీటి చెరువు

(మొదటిపేజీ తరువాయి)



ఉదయం పూట త్రాగునీటి సరఫరా సక్రమంగా జరగకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు.ఒకరోజు సక్రమంగా ఇచ్చినప్పటికీ మరుసటి రోజు తాగునీటి సరఫరా సరిగా ఇవ్వకపోవడంతో కుళాయిల వద్ద మహిళలు వేచి ఉండి నిరాశ వ్యక్తం చేస్తున్నారు.పబ్లిక్ కుళాయిలు 105 రోజు వారి సరఫరా అవుతున్న నీరు 5 ఎం.ఎల్.డి మాత్రమే ఒక్కొక్కరికి 135 లీటర్లు నీరు అందవలసి ఉండగా రేపల్లె పురపాలక సంఘం వారు 75 లీటర్లు మాత్రమే అందజేస్తున్నారు.అది సక్రమంగా తాగునీరు సరఫరా చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందారని ప్రజలు ఆరోపిస్తున్నారు.డ్రైనేజీలలో కొంద తాగునీటి పైప్ కనెక్షన్లు ఇవ్వటంతో తాగునీరు కలుషితమై ఒక్కొక్కసారి నీరు దుర్వాసన వస్తుందని పట్టణ ప్రజలు వివరిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ పబ్లిక్ హెల్త్ విభాగం అధికారులు, ఇంజనీర్లు, తాగునీరు సరఫరా విషయంలో తగు శ్రద్ధ తీసుకుని కుళాయిల ద్వారా పుష్కలంగా నీరు ఉదయం వేళల్లో సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు రేపల్లె పురపాలక సంఘ అధికారులను కోరుతున్నారు.

# భైరవకోనలో ఒంగోలు ఎంపీ మాగుంట తనయుడు రాఘవరెడ్డి పూజలు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : జిల్లాలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన పర్యాటక కేంద్రమైన భైరవకోనను శుక్రవారం ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి తనయుడు మాగుంట రాఘవరెడ్డి సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాగుంట రాఘవరెడ్డికి సీఎస్‌పురం మండల టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ముందుగా జలపాతాన్ని వీక్షించి అనంతరం త్రిముఖ దుర్గాంబ అమ్మవారిని కాలభైరవేశ్వరస్వామి, సంగమేశ్వర స్వామిని, శివలింగాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భైరవకోన దేవస్థానం అర్చకులు వేదమంత్రాలతో శేషవస్త్రాలతో మాగుంట రాఘవరెడ్డిని సత్కరించారు. అనంతరం దేవస్థానం ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ సిద్దు రమణారెడ్డి, మాజీ చైర్మన్ నరసరాజు, టీడీపీ నాయకులు వెంకటరామరాజు, శ్రీనివాసులురెడ్డి, తెలుగుయువత కనిగిరి అధ్యక్షులు రాచమడుగు శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు పార్లమెంట్ పార్టీ యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జబ్‌బాషా, వెంకటరెడ్డి, సీఎస్‌పురం మండల నాయకులు నాగిశెట్టి చిన మాలకొండయ్య, ఆర్‌వి, మహాలక్ష్మయ్య, బాల వెంగయ్య, బత్తుల శ్రీనివాసులు, బత్తుల వెంకటాద్రి, నాగరాజు, ఆళ తిరుపతయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, బత్తుల వెంకటరాముడు, ఆదినారాయణ, బండారు వెంకటేశ్వర్లు, షేక్ ఖలీల్‌బాషా, షేక్ జిలాని తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే 'ముత్తుముల'

విశాలాంధ్ర-గిద్దలూరు : నంద్యాల జిల్లా శ్రీశైలంలో వెలసిన శ్రీ భ్రమరాంభ మల్లికార్జున స్వామిలను శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి శుక్రవారం దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముత్తుములకు దేవస్థాన పూజారులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈయన వెంట తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నంది శ్రీనివాసులు, పాముల విజయభాస్కర్, శ్రీధర్‌రెడ్డి, గోడి ఓబుల్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, పలువురు టిడిపి నాయకులు ఉన్నారు.

## బొరయ్య మృతికి ఎరిక్షన్ బాబు సంతాపం

విశాలాంధ్ర-త్రిపురాంతకం : రాజుపాలెం మాజీ యంపిటిసి తెలుకుట్ల బొరయ్య భౌతిక దేహానికి వై పాలెం తెలుగుదేశం పార్టీ సమన్వయ కర్త గూడూరి ఎరిక్షన్ బాబు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం శుక్రవారం రాజుపాలెంలో జరిగింది. ఇటీవల కాలంలో బొరయ్య అనారోగ్యం కారణంగా చికిత్స పొందుతు మృతి చెందారు. ఈ సందర్భంగా రాజుపాలెంలో ఆయన స్వగృహం వద్ద చేరి పార్టీ కార్యకర్తలతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఆయన కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లవేళల తోడుగా వుంటుందని హామీ ఇచ్చి సంతాపం తెలిపారు. అనంతరం ఆయన చేసిన సేవలకు కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ వలరాజు, రాజుపాలెం నాయకులు మానికొండ శ్రీను,రమణ రెడ్డి, కందుల శ్రీను, దూపాడు సర్పంచ్, వర్ధన్ బాబు, చేకూరి సుబ్బారావు పాల్గొన్నారు.

## లంచం అడిగితే నాకు చెప్పండి

(మొదటిపేజీ తరువాయి)

ఎవరూ కూడా ఒక్క పైసా కూడా ఇవ్వకుండా ప్రభుత్వ సేవలను పొందాలన్నారు. అధికారులు ఎవరైనా ఇబ్బంది పెడితే తనను నేరుగా సంప్రదించాలన్నారు. నియోజకవర్గంలో నిష్పక్షపాతంగా న్యాయంగా ఎన్నికల్లో తాను ఇచ్చిన మాటకు కట్టుబడి బాపట్లను బంగారు బాపట్లగా తీర్చిదిద్దుతానని వేగేశన హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ ఘన విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నేటి నుంచి నాయకుడిగా కాకుండా సేవకునిలా మీ అందరికీ సేవ చేస్తానన్నారు. నియోజకవర్గంలోని మూడు మండలాల్లోని అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి అభివృద్ధి పథంలో నడిపించే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. నా వద్దకు శుభాకాంక్షలు తెలియజేసేందుకు వచ్చే నాయకులు కార్యకర్తలు పులదండలు, శాలువాలు తీసుకురావద్దన్నారు. రాబోయేతరాలకు ఉపయోగపడే విధంగా పర్యావరణాన్ని రక్షించుకుందామని ఒక మొక్కను లేదా లాంగ్ నోటు పుస్తకాలను తీసుకువస్తే విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. అనంతరం పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి వేడుక చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఎన్నికలు

(మొదటిపేజీ తరువాయి)

2183 పోలింగ్ కేంద్రాల్లో 18,22,470మంది ఓటర్లు ఉండగా, మొత్తం 16,13,255మంది తమ ఓటు హక్కు వినియోగించుకోవడం జరిగిందన్నారు. మొత్తం 28,058 మంది పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వినియోగించుకోగా, 23,365 ఓట్లు వ్యాలిడ్ కావడం జరిగిందనీ, 4,693ఓట్లు ఇన్ వ్యాలిడ్ అయినట్లు కలెక్టర్ వివరించారు. సి విజిల్ ద్వారా మొత్తం 1157 ఫిర్యాదులు రాగా 97శాతం మేర సరాసరి 28.47నిమిషాల కాలంలో సదరు ఫిర్యాదులను పరిష్కరించడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రక్రియలో మొత్తం 7.22 కోట్ల రూపాయల విలువ గల వస్తువులను సీజ్ చేయడం జరిగిందన్నారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు, జిల్లా యంత్రాంగం, రాజకీయపార్టీల ప్రతినిధులు అందించిన సహకారానికి కలెక్టర్ ఈ సందర్భంగా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ మాట్లాడుతూ, జిల్లాలో 2024 సార్వత్రిక ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో జిల్లా పోలీసు యంత్రాంగం సమర్థవంతంగా పని చేసి విజయవంతంగా పూర్తి చేశారన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి ఓట్ల లెక్కింపు ముగిసే వరకు జిల్లా వ్యాప్తంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు, కౌంటింగ్ ప్రక్రియ పూర్తి అయ్యేంత వరకు పోలీస్ శాఖలో ఉన్న హోంగార్డు నుండి ఎస్.పి స్థాయి వరకు ప్రతి ఒక్కరు నిష్పక్షపాతంగా, నిబద్ధతతో, సమర్థవంతంగా విధులు నిర్వహించారన్నారు.

పోలింగ్, కౌంటింగ్ ప్రశాంతంగా జరిగేలా సహకరించిన అన్ని వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, ప్రతినిధులు, మీడియా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పాత్రికేయులు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ను శాలువతో సన్మానించడం జరిగింది. ఈ పాత్రికేయుల సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## వైద్యశాల తనిఖీ

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : దోర్నాల గవర్నమెంట్ హాస్పిటల్‌ను ప్రకాశం జిల్లా సమన్వయకర్త డాక్టర్ ఎస్‌ఎన్ మూర్తి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. హాస్పిటల్లో రోగులకు అందుతున్న సేవలను పరిశీలించారు. జిల్లా కోర్డినేటర్ మాట్లాడుతూ బాల్యవివాహాలు చేసుకోవద్దు. రక్తహీనత సమస్యతెచ్చుకోవద్దు అన్నారు. అలాగే చిన్నపిల్లల నవజాత శిశుసెంటర్‌ను సందర్శించారు. అన్ని వార్డ్స్ పరిశీలన చేశారు. హాస్పిటల్లో ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. హాస్పటల్ నందు రోగులకు అందుతున్న సేవలను చూసి సంతృప్తి చెందారు. ఈ కార్యక్రమంలో దోర్నాల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఇంచార్జి. డాక్టర్ టీ వైద్య సంజీవ్. డాక్టర్ అరుణ్ సాగర్. డాక్టర్ లావణ్య. డాక్టర్ కళా సంధ్య డాక్టర్ శ్రీనివాసరెడ్డి. హెడ్ నర్స్ ఎలిజిబెత్ ఫార్మసిస్ట్ పిచ్చి రెడ్డి, స్టాఫ్ నర్సులు. ఆరోగ్య మిత్ర ఎం. చంద్రశేఖర్ హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక తవ్వకాలపై కఠిన చర్యలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండల పరిధిలోని నది పరి వాహక ప్రాంతాలలో ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని తహసిల్దార్ జె.మధు బాబు అన్నారు. రెవిన్యూ శాఖ, భూగర్భ గనుల శాఖ, ఇరిగేషన్ శాఖ, సెబ్ అధికారులు హెచ్చరించారు. మండలంలోని పోలవరం, జమ్మలమడక, మారెళ్ళ,తమ్మలూరు గ్రామాలలో నది పరివాహక ప్రాంతాలలో పలుచోట్ల ఇసుక తవ్వకాలు జరిపినట్లు గుర్తించారు. ఆయా ప్రాంతాలలో భూగర్భ శాఖ అధికారులు పరిశీలించారు. ఇకపై అక్రమ ఇసుక తవ్వకాలు జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా మైనింగ్ ఆర్ ఐ జి మురళీకృష్ణ, మైనింగ్ టెక్నికల్ అసిస్టెంట్ తిరుపతిరావు, దర్శి సబ్ సీఐ బి సుందర రామయ్య, ఇరిగేషన్ ఏఈ మధుసూదన్ రావు, ఆర్ డబ్ల్యుఎస్ ఏ ఈ కే శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన దర్శి డీఎస్పీ




విశాలాంధ్ర-ముండ్లమూరు : ముండ్లమూరు పోలీస్ స్టేషనును దర్శి డిఎస్పి అశోక్‌వర్ధన్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఎన్నికల అనంతరం శాంతి భద్రతల పరిస్థితులపై ఎస్సై వి.ఆంజనేయులుతో ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీవ్ర సమస్యాత్మక, సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి గొడవలు లేకుండా చూడాలని సూచించారు. పొలాలలో విద్యుత్ మోటార్లు దొంగతనాలు జరగకుండా తగిన నిఘ ఏర్పాటు చేయాలన్నారు. సమస్యలపై పోలీస్ స్టేషన్లకు వచ్చిన వారిని ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ రైటర్ వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ అంకారావు, కానిస్టేబుల్ మరియబాబు, మహేష్, పున్నారావు, ఏసుబాబు, తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ చదువు - అందరి బాధ్యత

విశాలాంధ్ర-దర్శి : సమాజంలో విద్య యొక్క అవసరాన్ని ప్రతి ఒక్కరు గుర్తించి, ఆ విద్యను ప్రతి పిల్లవాడికి అందించినప్పుడే ఈ దేశానికి మంచి తెలివిగల, పౌరులను అందించగలం, కాబట్టి విద్యార్థుల తల్లిదండ్రులందరూ ప్రాథమిక స్థాయిలోనే తమ పిల్లలందరినీ కూడా పాఠశాలకు పంపించి ప్రభుత్వం కల్పించే అన్ని సదుపాయాలను ఉపయోగించుకొని మంచి విద్యార్థులుగా రాణించాలని దర్శి మండల విద్యాశాఖ అధికారి కే.రఘురామయ్య కోరారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఏరియా కో-ఆర్డినేటర్ గుంటూరు నాగమణి అధ్యక్షతన దర్శి పట్టణంలోని, సాయి నగర్‌లో విద్యకు దూరమైన పిల్లల కొరకు ఏర్పాటుచేసిన బాలల విజ్ఞాన కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడినారు. మండల విద్యాశాఖ అధికారిని -2 బి. రమాదేవి మాట్లాడుతూ ముఖ్యంగా బాలిక విద్య సమాజానికి చాలా కీలకం కాబట్టి కచ్చితంగా ప్రతి బాలిక కనీసం ఇంటర్మీడియట్ వరకు అన్న చదువుకోవాలని తద్వారా వారు తమ శక్తిని ఉపయోగించుకొని వారు స్వయంగా అభివృద్ధి చెందగలరని ఆమె తెలియజేశారు. సిడిపిఓ భారతి మాట్లాడుతూ ప్రతి తల్లి కూడా వారి పిల్లలను మూడో సంవత్సరం నుండి ఖచ్చితముగా అంగన్వాడి సెంటర్ కు పంపించాలని తద్వారా వారి పిల్లలకు మంచి పౌష్టికాహారం,మంచి ఆటలు,పాటలు నేర్చుకొనుట ద్వారా అభివృద్ధి చెందగలరని సిడిపిఓ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రీజినల్ కో-ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా విద్యార్థులందరికీ ముఖ్యంగా చదువు యెడల వెనకబడిన వారికి డ్రాప్ అవుట్ విద్యార్థులకు రెమిడియల్ శిక్షణ తరగతులు ఇస్తున్నందున వాటిని విద్యార్థులందరూ కూడా చక్కగా ఉపయోగించుకొని ప్రతి ఒక్క విద్యార్థిని పాఠశాలకు వచ్చుట కొరకు ప్రేరణ పొందాలని, విద్యార్థిని తల్లిదండ్రులును కోరారు. అంగన్వాడి సూపర్వైజర్ అనురాధ, అంగన్వాడి టీచర్, బాలల విజ్ఞాన కేంద్రం టీచర్ తదితరులు పాల్గొన్నారు.

## కొద్దిపాటి వర్షానికే తప్పని తిప్పలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : దర్శి అద్దంకి ప్రధాన రహదారిలో పోలీస్ స్టేషన్ ఎదురుగా కొద్దిపాటి వర్షం పడిన సరే వర్షపు నీరు నిలవ ఉంటూ వాహనదారులకు ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగజేస్తోంది. ప్రధాన రహదారి కావడంతో నిత్యం బస్సులు, కార్లు, లారీలు, ఆటోలు, ద్విచక్ర వాహనాలతో నిత్యం రద్దీగా ఉంటుంది. ఈ సమయంలో అదే రోడ్డుపై ప్రధాన కార్యాలయాలకు, పోలీస్ స్టేషన్కు ఆరోగ్య కేంద్రాలకు, పోస్ట్ ఆఫీస్ కు, గ్యాస్ ఆఫీస్‌కు, పాఠశాలలకు వెళ్లే సమయంలో వాహనాలు నీటిని తొక్కడంతో అవి చిందుతూ ప్రజలపై పడుతూ తీవ్ర ఇబ్బందికరంగా మారాయి. దీంతో తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. సంబంధిత ఆర్అండ్‌బి శాఖ, పంచాయతీరాజ్ శాఖ, స్పందించి రోడ్డుపై నీరు నిల్వ లేకుండా చేయాలని ప్రజల వాహనదారులు కోరుతున్నారు.

## పిడుగుపాటుతో ఒక వ్యక్తి, మూడు గేదెలు మృతి

విశాలాంధ్ర-పామూరు : మెరుపులు, ఉరుములతో కురిసిన వర్షానికి పిడుగు పడి ఒక వ్యక్తి, మూడు గేదెలు మృతి చెందిన సంఘటన మండలంలోని చిలంకూర్ గ్రామంలో శుక్రవారం సాయంత్రం జరిగింది. గ్రామానికి చెందిన గంధం థామస్ పశువుల పాకలో ఈ సంఘటన జరిగింది.

## 'ఉగ్ర' గెలుపుపై హర్షం వ్యక్తం చేసిన రజ్జబ్‌బాషా

విశాలాంధ్ర-సీఎస్‌పురం :

ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కనిగిరి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిచిన డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఒంగోలు పార్లమెంట్ పార్టీ యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జబ్‌బాషా హర్షం వ్యక్తం చేశారు. 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి సునామి సృష్టించిందని ఆనందం వ్యక్తం చేశారు. వైసీపీని 11 సీట్లకే పరిమితం చేసి ప్రతిపక్షం లేకుండా చేశారని అన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం రాక్షస పాలన, అహంకారం, కక్షపూరితమైన రాజకీయాలు చేయడంతోనే వైసీపీ జగన్మోహన్‌రెడ్డి తుడిచిపెట్టుకు పోయారని రజ్జబ్‌బాషా అన్నారు. ఈ నెల 12న ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు నాల్గవసారి ప్రమాణ స్వీకారం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు.

## కూచిపూడి కళలో ప్రతిభ

### 'జ్ఞానశ్రీ'కి శివం ఫౌండేషన్ అభినందనలు

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు సంతపేటలోని శివం శరణాలయంలో కూచిపూడి నాట్యంలో అద్భుత ప్రతిభ చూపిన చిన్నారి జ్ఞానశ్రీకి అభినందిస్తూ శివం ఫౌండేషన్ ఆధ్వర్యంలో జ్ఞాపికతో సత్కరించడం జరిగింది. ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ ఒంగోలు వాస్తవ్యులు అళ్ళ హరికృష్ణ - సుప్రజ దంపతుల చిన్న కుమార్తె జ్ఞాన శ్రీ (7) చిన్నతనంలోనే కూచిపూడి నృత్యంలో నాట్య మయూరి అవార్డు. ఆస్కార్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు నేషనల్ బాలరత్న అవార్డు. నేషనల్ నాట్య రత్న అవార్డు. లిటిల్ చాంప్ అకాడమీ ఆఫ్ ఇండియా వారి సరస్వతి. నటరాజ అవార్డులు పొందిన జ్ఞానశ్రీకి పలువురు ప్రముఖులు ఈ సందర్భంగా అభినందించడం జరిగింది. డాన్స్ టీచర్ డాక్టర్ పావని చైతన్య శివ సాయి నాట్యాలయం వారు గత రెండు సంవత్సరాల నుంచి జ్ఞాన శ్రీ కి కూచిపూడి నృత్యం లో శిక్షణ ఇచ్చారు అని తెలిపారు. శివం ఫౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి మాట్లాడుతూ చదువుతోపాటు కూచిపూడి నృత్యంలో ఉన్నత స్థితికి కోరారు. ఈ సందర్భంగా శివం శరణాలయం లోని వృద్ధులకు పండ్లు కాయలు భోజనం నగరంలోని పేదలకు 300 మందికి అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జ్ఞాన శ్రీ బంధుమిత్రులతో పాటు మల్లవరపు శ్రీనివాసరావు. చౌదరి. సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL**
D.No.31-31-21, SRI SAI BABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM.

**O.A. No. 399 / 2024**
(Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the debt Recovery Tribunal (Procedure) Rules, 1993)

**Between :**
INDIAN BANK,Ongole Branch,Ramakurivari Street, Santhapet, Ongole, Prakasam District, Rep. by its Chief Manager. ...Applicant

AND

M/s.Swift Logistics,Rep. by its Proprietor and Others ...Defendants

**To:**
**D-1:**M/s.Swift Logistics,Rep. by its Proprietor-Gaddam Govinda Thanuja, R/o.Dr. No.11-122, S.Y. Colony, Ethamukkala Village, Prakasam District-523280.
**D-2:**Gaddam Govinda Thanuja,R/o. Dr. No.11-122, S.Y. Colony, Ethamukkala Village, Prakasam District-523280.

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**
WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act. 1993 against you for the recovery of some mentioned therein together with current and future interest and other reliefs. You are here by summoned to appear and file return statement before this tribunal at **10.30am** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **28-06-2024** to answer the claim. If you intend to file any documents, you may file the same with a list along with the written statement. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

**REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM**

**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL**
D.No.31-31-21, SRI SAI BABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM.

**O.A. No. 400 / 2024**
(Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the debt Recovery Tribunal (Procedure) Rules, 1993)

**Between :**
INDIAN BANK, Ongole Branch, Ramakurivari Street, Santhapet Ongole,Prakasam District,Rep. by its Chief Manager. ...Applicant

AND

M/s.Vardhan Logistic Services, rep. by its Proprietor and Others ....Defendants

**To:**
**D-1:**M/s.Vardhan Logistic Services, rep. by its Proprietor -Kanamal Naga Ashoka Vardhan, R/o. Dr. No.5-157, NGO Colony, 6th Lane, Opposite Power Office, Kurnool Road, Ongole, Prakasam District-523 001.
**D-2:** Kanamal Naga Ashoka Vardhan,R/o.Dr.No.5-157, NGO Colony, 6th Lane, Opposite Power Office, Kurnool Road, Ongole, Prakasam District-523 001.

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**
WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act. 1993 against you for the recovery of some mentioned therein together with current and future interest and other reliefs. You are here by summoned to appear and file return statement before this tribunal at **10.30am** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **28-06-2024** to answer the claim. If you intend to file any documents, you may file the same with a list along with the written statement. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

**REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM**

## గొట్టిపాటి లక్ష్మిని కలిసిన అధికారులు

విశాలాంధ్ర-దర్శి : దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మిని మర్యాదపూర్వకంగా పోలీసులు కలిశారు. దర్శి డిఎస్పి అశోక్ వర్ధన్, సీఐ సమీముల్లా, ఎస్సై సుమన్, ఆర్డబ్ల్యుఎస్ అధికారులు, వెలుగు కార్యాలయ సిబ్బంది పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు కలిసిన వారిలో ఉన్నారు. మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, బిజెపి నాయకులు తిండి నారాయణరెడ్డి, మాదపాకల శ్రీను, తాళ్లూరు ఎంపీపీ, తాళ్లూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సాగం కొండారెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేలు బోండా, మద్దులూరిలకు అభినందనలు తెలిపిన దారపనేని

విశాలాంధ్ర-పామూరు : విజయవాడ సెంట్రల్, చీరాల శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు, మద్దులూరి మాల కొండయ్యలను శుక్రవారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ మర్యాదపూర్వకముగా కలిసి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో నూతంగి నారాయణ అండ్ బ్రదర్స్, దేవరపు మాల్యాద్రి, చెనికల చినమాల కొండయ్యలు ఉన్నారు.

## 'బుద్ధ వెంకన్న'ను కలసిన దారపనేని

విశాలాంధ్ర-పామూరు : టిడిపి ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్నను శుక్రవారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో నూతంగి వెంకట్ నారాయణ, నూతంగి నరసింహారావులు ఉన్నారు.

## 'డోల'ను సత్కరించిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : నూతనంగా ఎన్నికైన కొండేపి శాసనసభ్యులు డోల వీరాంజనేయ స్వామిని శుక్రవారం సంతనూతలపాడు టిడిపి నాయకులు మర్యాద పూర్వకముగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి అడకాస్వాములు సంతనూతలపాడు మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు టిడిపి మండల బీసీ సెల్ అధ్యక్షులు రావులపల్లి సురేష్ టీవీ సురేష్ బాబు ఉన్నారు.

# ఓడిన చోటే గెలిచి చూపిస్తా

- దర్శిలో 1న ఉచిత మెగా వైద్యశిబిరం
- టీడీపీ ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి

విశాలాంధ్ర-దర్శి : దర్శి నియోజకవర్గంలో ఓటమి చెందానని బాధ ఉన్నప్పటికీ కార్యకర్తలు చూపించిన ఆదరాభిమానాలు మరువలేనివని దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ఎన్నికల ఫలితాల అనంతరం దర్శి వచ్చారు. ఈ సందర్భంగా కార్యకర్తలు ఉద్దేశించి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు దర్శిలో పోటీ చేయడం జరిగిందని. స్వల్ప తేడాతో ఓటమి పాలైనప్పటికీ దర్శిలో ఉండి ప్రజలకు సేవలు అందిస్తానని అన్నారు. ఓడిన చోటే గెలిచి చూపిస్తానని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధైర్యపడవద్దని చెప్పారు. ఇక్కడ తెలుగుదేశం పార్టీ బలమైన కేడర్ ఉందని నమ్మకముతో ఇక్కడ పోటీ చేశానని లక్ష ఓట్లు వచ్చినప్పటికీ 2400 ఓట్లతో ఓటమిపాలయ్యానని గెలుపోటములు రాజకీయంలో సహజమని ఓటు వేసిన ప్రతి ఒక్క ఓటరును గుర్తుంచుకుంటానని అన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలో ఉందని ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి సహకారంతో దర్శి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ప్రజా సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చామని పేర్కొన్నారు.

**జూలై 1న ఉచిత మెగా వైద్య శిబిరం :** దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆధ్వర్యంలో జూలై ఒకటో తేదీన ఉచిత మెగా వైద్యశ్వర నిర్వహిస్తున్నట్లు లక్ష్మి తెలిపారు నియోజకవర్గ స్థాయిలో ఈ శిబిరం నిర్వహిస్తున్నామన్నారు పార్టీలకతీతంగా ఉచిత వైద్య సేవలు అందించేందుకే ఈ మెగా వైద్యశ్వర్నని చెప్పారు ఈ అవకాశాన్ని శత్రువు చేసుకోవాలని కోరారు.

**దర్శిలోనే ఉంటా సేవ చేస్తా :** దర్శి నియోజకవర్గంలో ప్రజలకు సేవలందించేందుకు దర్శిలోనే ఉంటానని కార్యకర్తలకు అందుబాటులో ఉండి పనిచేస్తానని గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ఓడిన చోటే గెలిచి చూపిస్తాను అని ధీమా వ్యక్తం చేశారు.

## విత్తనాల షాపులు తనిఖీ

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : దోర్నాల మండలంలోని విత్తనాల షాపులను అంతర్గత తనిఖీలో భాగంగా శుక్రవారం తనిఖీ అధికారి అయిన కే.బాలాజీ నాయక్, సహాయ వ్యవసాయ సంచాలకులు, దర్శి వారు మండలం లోని న్యూ చెన్నారెడ్డి సీడ్స్, మీనాక్షి ట్రేడర్స్, శ్రీ గురు సాయి ట్రేడర్స్, శ్రీ గోవర్ధిని ఏజెన్సీస్, మన గ్రోమోర్ సెంటర్‌లో తనిఖీ చేసి అనుమతి లేని విత్తనాలను గ్రోమోర్ షాపు నందు :51840/-రూపాయలు గల పత్తి విత్తనాలను అమ్మకాలు నిలుపుదల చేయడము జరిగింది. అలాగే మండలంలోని నవతా ట్రాన్స్‌పోర్ట్‌ని కూడా తనిఖీ చేసి గత నెల రోజుల నుండి ఏపీ షాప్‌లకు విత్తనాలు వచ్చినాయి, ఎక్కడ నుంచి వచ్చినది రిపోర్ట్ తీసుకొని ఇన్వాయిస్, ఫారం సీ లు వెరిఫై చేయడం జరిగింది. అలాగే షాప్ యజమానులకు రైతులకు బిల్స్, అనుమతులు ఉన్న కంపెనీల విత్తనాలను మాత్రమే కొనుగోలు చేసి రైతులకు అమ్మకాలు జరపాలని షాప్ యజమానులకు చెప్పడము జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ పాల్గొనడం జరిగింది.

## ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరం

విశాలాంధ్ర-సంతనూతలపాడు : స్థానిక గ్రంథాలయం నందు గ్రంథ పాలకుడు కే సత్యనారాయణ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉచిత వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులు శుక్రవారంతో ముగిశాయి, ప్రతి రోజు పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు చేత పుస్తకాల కథలు చెప్పించడం కథలు చదివించడం పద్యాలు రాయడం మరియు క్యారమ్ బోర్డు చెస్ స్నేక్ ల్యాడో స్కిప్పింగ్ లెమన్ స్పూన్ ఆటలను ఆడించడం మరియు డ్రాయింగ్ స్పోకెన్ ఇంగ్లీష్ పేపరు క్రాఫ్ట్ శిక్షణ నేర్పించడం జరిగింది. అనంతరం విద్యార్థులకువివిధ రకాల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో చేసిన కార్యక్రమాలపై అభినందనలు చేశారు.

# ఓటర్లను తూలనాడటం జగన్‌కు తగదు

- వైసీపీ ఓటమికి జగన్ నిరంకుశ పాలనే కారణం
- ఎస్సీ ఎస్టీ బీసీల మద్దతు కోల్పోయినందునే జగన్‌కు చారిత్రాత్మక పరాభవం
- దళిత నేత నీలం నాగేంద్ర

విశాలాంధ్ర-ఒంగోలు : ఎస్సీ ఎస్టీ బీసీల మద్దతు కోల్పోయినందునే వైయస్ జగన్మోహన్ రెడ్డి దారుణమైన ఓటమిని, పరాభవాన్ని మూటగట్టుకున్నారని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు అన్నారు. శుక్రవారం ఒంగోలులోని తన కార్యాలయంలో జరిగిన సమావేశంలో నాగేంద్ర మాట్లాడుతూ, వైసీపీ ఓటమికి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిరంకుశ పాలనే కారణమన్నారు. మైకుల ముందు నా ఎస్సీ నా ఎస్టీ నా బిసి నా మైనారిటీ అని మాట్లాడే జగన్ మనసులో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు స్థానం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రుల్లో జగన్ను మించిన నియంత లేడన్నారు. వై నాట్ 175 డిమాండ్ వైయస్ జగన్ భూస్వామ్య పెత్తందారి మనస్తత్వానికి నిదర్శనమన్నారు. పేదలకు - పెత్తందారులకు మధ్య జరిగే యుద్ధంలో, పేదల పక్షాన పోరాడుతున్నానని చెప్పిన జగనే అసలైన పెత్తందారని ప్రజలు గుర్తించారన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులకు ఉత్సవ విగ్రహాలకు ఉన్న విలువ కూడా లేదన్నారు. సొంతంగా నిర్ణయం తీసుకునే అధికారం కూడా లేదన్నారు. ఆఖరికి జగన్ను కలిసే అవకాశం కూడా వీరికి లేదన్నారు. సంక్షేమం పేరుతో జగన్ ప్రజలకు పంచిన డబ్బు, ప్రజల పన్నుల నుంచి, ప్రభుత్వ ఆస్తులను తనఖాపెట్టి తీసుకు వచ్చిన అప్పుల నుంచి తీసుకువచ్చిందేనన్నారు. ఎలాంటి విపత్కర పరిస్థితుల్లో తన జేబులోంచి ఒక్క రూపాయి కూడా తీసి, బాధితులకు గాని, ప్రజలకు గాని, ఆఖరికి తన పార్టీ కార్యకర్తలకు గాని ఇచ్చిన చరిత్ర వైయస్ జగన్మోహన్ రెడ్డికి లేదన్నారు.

# పుస్తక పఠనంతోనే మానసిక ఉల్లాసం

## - ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహనరావు

విశాలాంధ్ర-పెదనందిపాడు : పుస్తక పఠనం వలన మానసిక ఉల్లాసం, విషయ పరిజ్ఞానం పెరుగుతుందని, ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని, గ్రంథాలయ పుస్తక పఠనం వలన ప్రపంచ జ్ఞానం కలుగుతుందని ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహనరావు పేర్కొన్నారు. శాఖ గ్రంథాలయం, పెదనందిపాడు నందు గత 25 రోజులుగా నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా శుక్రవారం గ్రంథాలయ నిర్వాహకురాలు పి.సుభాషిణి అధ్యక్షతన ఏర్పాటు చేయబడిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గేరా మోహనరావు మాట్లాడారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకునేందుకు గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. విశ్రాంత ఉపాధ్యాయులు గుగ్గిలం సాయిబాబు మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎంతగా అభివృద్ధి చెందిన గ్రంథాలయ ప్రాధాన్యతను మరువకూడదని, గ్రంథాలయ ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ గుర్తు ఎరగాలని కోరారు. గ్రంథాలయ నిర్వాహకురాలు సుభాషిణి మాట్లాడుతూ నీతికథలు, కథనాలు, నీతి పద్యాలు, చిత్రలేఖనం వంటి సృజనాత్మక కృత్యాలు నిర్వహించడం వలన విద్యార్థులలో నైతిక విలువలు పెరుగుతాయని, సృజనాత్మకత ,నైపుణ్యాలు పెరుగుతాయని తెలిపారు. పెద్దలు పావులూరు కృష్ణారావు మాట్లాడుతూ విద్యార్థులు ఖాళీ సమయాలలో గ్రంథాలయాలకు వచ్చి పుస్తక పఠనం అలవరుచుకోవాలని కోరారు. వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు సందర్భంగా గత 25 రోజులుగా శిబిరంలో పాల్గొని విద్యార్థులు నేర్చుకున్న చిత్రలేఖనం, నీతి పద్యాలు,నీతి కథలు, పెన్సిల్ ఆర్ట్, క్యారమ్స్, నృత్యం, పాటలు తదితర అంశాలపై పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలగతోటి రాజబాబు, గేరా మంజుల, మద్దిరాల బుజ్జి, గేరా రామస్వామి, ఆనందరావు, సుబ్బారావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శానిటరి ఇన్‌స్పెక్టర్ కొండయ్యపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల మున్సిపాలిటీలోని డంపింగ్ యార్డులో రీసైక్లింగ్ ద్వారా చెత్త సమస్య తీరిందని తప్పుడు కథనాలతో ఒక పత్రిక ప్రచురించుకున్న శానిటరి ఇన్‌స్పెక్టర్ కొండయ్యపై చర్యలు తీసుకోవాలని బహుజన సమాజ్ పార్టీ బాపట్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుదే రాజారావు డిమాండ్ చేశారు.బాపట్ల మున్సిపాలిటీలో శానిటేషన్ కొండయ్య కమిషనర్ లాగా వ్యవహరించడం పై ఆశ్చర్యం వేస్తుందన్నారు.రెండు మూడు సంవత్సరాల క్రితం రీసైకిలింగ్ చేసిన ఫోటోని మే నెల సోమవారం 20వ తారీఖున ప్రచురించటపై బహుజన సమాజ్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.గత మూడు రోజుల నుంచి డంపింగ్ యార్డ్ తగలబడుతున్న దాని నుండి వెలుబడుతున్న పొగ వల్ల అనేకమంది వాహనదారులు ఇబ్బంది పడుతున్న పర్యావరణానికి హాని కలుగుతున్న అధికారులు పట్టించుకోకుండ చోద్యం చూస్తున్నారన్నారు.దీనిపై బాపట్ల మున్సిపాలిటీ కమిషనర్ బొజ్జ శ్రీకాంత్‌ని కలిసి ఫిర్యాదు చేయడానికి పట్టణ ప్రజల తరఫున సిద్ధంగా ఉన్నామని రాజారావు తెలిపారు.

## బెల్లపు ఊట ధ్వంసం

విశాలాంధ్ర - నిజాంపట్నం : నాటు సారా తయారీకి ఉపయోగించే బెల్లపు ఊటను ధ్వంసం చేశామని నగరం సెబ్ సీఐ అర్.యు.వి.ఎస్.ప్రసాద్ తెలిపారు.శుక్రవారం అయన మాట్లాడుతూ నగరం సెబ్ స్టేషన్ పరిధిలోని నిజాంపట్నం మండలంలోని దిండి పంచాయతీ పరిధిలోని అదవల గ్రామం తూర్పు దిక్కున ఒక కిలో మీటర్ దూరంలో ఉన్న మడ అడవుల ప్రాంతంలో దాడులు నిర్వహించి సుమారు 800 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశామని చెప్పారు.నగరం సెబ్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా నాటు సారా తయారు చేసిన,అమ్మకాలు జరిపిన వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ దాడిలో సెబ్ సిబ్బంది చిలక రాజు,శివప్రసాద్,గోపికృష్ణ పాల్గొన్నారు.

## 'ఏలూరి'ని అభినందించిన అనిల్‌కుమార్

విశాలాంధ్ర-పర్చూరు: ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం జనసేన రాష్ట్ర నాయకులు ఆలా అనిల్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఏలూరిని భారీ పూల దండ వేసిన ఆలా దుశ్శాలువాతో సత్కరించారు. వారితో పాటు పార్టీ నాయకులు తులసి భాస్కర్ ఉన్నారు.

**ఏలూరిని కలిసిన వ్యవసాయశాఖ అధికారులు**

విశాలాంధ్ర-పర్చూరు: ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం పర్చూరు సబ్ డివిజన్ పరిధిలోని సహాయ వ్యవసాయ సంచాలకులు నాగభైరు మోహనరావు, మండల అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు మండల అధికారులు రామ్మోహనరెడ్డి, సుధీర్, వేణుగోపాల్, ఆదినారాయణ చౌదరి ఉన్నారు.

**అభినందనలు తెలిపిన అధికారులు**

విశాలాంధ్ర-పర్చూరు: ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శుక్రవారం మండలంలోని అధికారులు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఏలూరి కలిసిన వారిలో రెవెన్యూ అధికారులు, విద్యుత్‌శాఖ అధికారులు, వెలుగు ఏపిఎంలు, గృహనిర్మాణశాఖ అధికారులు, గ్రామపంచా యతీ కార్యదర్శులు, పంచాయితీరాజ్ ఈఈ అశోక్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

## ముగిసిన వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులు

విశాలాంధ్ర - నిజాంపట్నం : విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీసేందుకు వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులు ఎంతగానో దోహదపడతాయని గ్రంథాలయ అధికారి ఎన్.విజయలక్ష్మి అన్నారు.

వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులు ముగింపు సందర్భంగా ఆ శిక్షణ తరగతుల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శుక్రవారం స్థానిక శాఖ గ్రంథాలయంలో బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా ఈ శిక్షణ తరగతులు నిర్వహించామని, విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడ్డాయని చెప్పారు.విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించామని అలాగే స్పోకెన్ ఇంగ్లీష్, తెలుగు వ్యాకరణం, పద్యాలు, పాటలు నేర్పించడంలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చామన్నారు. శిక్షణలో భాగంగా నిర్వహించిన చిత్రలేఖనం, వ్యాసరచన,వక్తృత్వ పోటీల్లో విద్యార్థుల ఆలోచన, తెలివితేటలు అభివృద్ధి చెందడంతో పాటు మేధోశక్తిని పెంపొందిస్తాయన్నారు. గ్రంథాలయ కమిటీ మెంబర్స్ షేక్ తాజుద్దీన్, కొల్లిపర శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## నాదెండ్ల మనోహర్‌కు శుభాకాంక్షలు

విశాలాంధ్ర - అద్దంకి : నూతనంగా శాసనసభ్యులుగా ఎన్నికైన జనసేన పి.ఏ.సి చైర్మన్ నాదెండ్ల మనోహర్‌ని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర జోన్ కమిటీ మెంబర్ గోరంట్ల సాయి శుక్రవారం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా అద్దంకిలో జనసైనికులు చాలా కష్టపడి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అత్యధిక మెజారిటీతో గెలవడానికి కీలక పాత్ర పోషించారని అద్దంకి జనసైనికులను మనోహర్ అభినందించారు.

## అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా : మాలకొండయ్య

విశాలాంధ్ర - చీరాల : నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తామని,ప్రజలందరి ఆశలు ఆకాంక్షలు కనుగుణంగా తెలుగుదేశం ప్రభుత్వం పాలన కొనసాగుతుందని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు.భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా మద్దులూరి మాలకొండయ్య విజయం సాధించడంతో తెలుగుదేశం కూటమి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తెలుగుదేశం కార్యాలయానికి చేరుకొని, పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాలకొండయ్య మాట్లాడుతూ చీరాల నియోజ వర్గంలోని సమస్యల పరిష్కారం దిశగా కృషిచేస్తానన్నారు.ప్రజల తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజాపాలన సాగిస్తామన్నారు. ఇంతటి ఘన విజయాన్ని భారీ మెజారిటీని అందించిన చీరాల నియోజకవర్గ ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున టీడీపి,జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - యద్దనపూడి : ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హ్యాట్రిక్ విజయం సాధించడంతో మండలంలోని వింజనంపాడు గ్రామానికి చెందిన తెదేపా నాయకులు,తెలుగు యువత నేతలు ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీశైలం వెళ్లి మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు ఆచరించారు. అంతేకాక ఏలూరి పాలనలో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో మెలగాలని కోరుకుంటూ తమ మొక్కులు చెల్లించారు.గ్రామంలో టిడిపి నాయకులు టిడిపి మెజారిటీకి కృషి చేశారు.ఈ కార్యక్రమంలో సాదినేని శ్రీనివాసరావు,సాధినేని రంగారావు,సుధీర్,కోడూరు రామకృష్ణ, నాగరాజు,ఉప సర్పంచ్ సాదినేని రంగారావు,కోక సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యానవన పంటలు పరిశీలన

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని కావూరివారిపాలెం పంచాయితీలో కందుకూరు వ్యవసాయ కళాశాల విద్యార్థులు శిక్షణ నిమిత్తం ఉద్యానవన పంటలను పరిశీలించారు.అందులో భాగంగా వేరుశనగ పంటను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వేరుశెనగ పంటలోని సస్యరక్షణ చర్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రైతులకు వేరుశనగ పంటను ఆశించే పురుగు నివారణ,తెగులు నివారణల గురించి వివరించారు. అధిక దిగుబడికై రైతులకు సూచనలు అందించారు. చీరాల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి,కందుకూరు వ్యవసాయ కళాశాల విద్యార్థులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు అందజేత

విశాలాంధ్ర - కర్లపాలెం : కర్లపాలెం శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా బాల బాలికలకు ఆటల పోటీలు నిర్వహించారు.ఈ ఆటల పోటీలలో గెలుపొందిన వారికి హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు విజయభాస్కర్ రెడ్డి,గ్రామ పెద్దలు చిట్టి రాజు,బుర్ల శ్రీనివాసరావు, శ్రీధర్ రాజు,గ్రంథాలయ అధికారిని టీ.వీ రవణమ్మ బహుమతులు అందజేశారు.

## ఉచిత పరిపూర్ణ వ్యక్తిత్వ వికాస శిక్షణా శిబిరం

విశాలాంధ్ర- తెనాలి : స్టెప్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 16,17 తేదీలలో ఉచిత పరిపూర్ణ వ్యక్తిత్వ వికాస శిక్షణా తరగతులు గుంటూరు జిల్లా, తుళ్ళూరు మండలం, నెక్కల్లు గ్రామంలోని శ్రీ రమణారావు, శ్రీమతి సావిత్రమ్మ ధ్యాన ఆరోగ్య ఆశ్రమంలో నిర్వహించనున్నట్లు స్టెప్ తెనాలి నియోజకవర్గ కన్వీనర్ తన్నీరు శివశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల నుండి 100 మంది ప్రతినిధులకు మాత్రమే అవకాశం ఉన్న ఈ శిక్షణ కార్యక్రమం ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, సుప్రసిద్ధ సైకాలజిస్ట్ డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు నాయకత్వంలో రీ ప్రోగ్రామింగ్ ఆఫ్ మైండ్, ఎమోషనల్ ఇంటెలిజెన్స్, బిహేవియర్ మేనేజ్మెంట్, ఈగోసిస్టమ్, గోల్‌సెట్టింగ్, మైండ్‌ఫిట్నెస్, కౌన్సిలింగ్ టెక్నిక్స్, డీలింగ్ విత్ పీపుల్, హౌ టు ఓవర్కమ్ టెన్షన్, ఆర్ట్ ఆఫ్ పేరెంటింగ్, పబ్లిక్ స్పీకింగ్, లాఫింగ్ థెరపీ అనే 12 అంశాలపై నిష్ణాతులతో శిక్షణ యిస్తారని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొనే వారికి ఉచిత భోజన, వసతి సదుపాయాలతో పాటు మెటీరియల్ కూడా ఇవ్వబడును. పాల్గొనదలచిన వారు 9848366711 నెంబరును సంప్రదించగలరు.

## ముగిసిన వేసవి శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-తుళ్లూరు : తుళ్లూరులోని గ్రంథాలయంలో గ్రంథాలయాల వేసవి శిక్షణ తరగతులు ముగింపు కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉపాధ్యాయులు జె.శ్రీనువాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు జె.శ్రీనువాస్ గ్రంథాలయ వేసవి శిక్షణా తరగతులు ప్రాముఖ్యతను తెలియజేశారు. అనంతరం శిక్షణా శిబిరంలో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. గ్రంథాలయాధికారి టి.గిరిధర్ కుమార్ మాట్లాడుతూ ఈ శిక్షణ శిబిరాలును ప్రతి సంవత్సరం విద్యార్థులు వినియోగించుకొని మంచి విజ్ఞానాని పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో 26 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ స్టేట్ సెక్రటరీగా 'బందెల' నియామకం

విశాలాంధ్ర-మంగళగిరి : నేషనల్ హ్యూమన్ రైట్స్ స్టేట్ సెక్రెటరీగా గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన బందెల దయాకర్ నియమి తులయ్యారు. ఈ మేరకు నేషనల్ హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్, యాంటీ క్రైమ్ బ్యూరో ఆఫ్ ఇండియా ఫౌండర్ అండ్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ కెఎస్ జోతీశ్వర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ స్టేట్ సెక్రెటరీగా దయాకర్ ఏడాది పాటు పదవీ బాధ్యతలు నిర్వర్తించనున్నారు. ఉగాది ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత, మంగళగిరి నియోజకవర్గ మహాన్యూస్ ఛానల్ రిపోర్టర్‌గా, మంగళగిరి ఐబీఎన్ భవన్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న దయాకర్‌ను వరసగా రెండోసారి నేషనల్ హ్యూమన్ రైట్స్ స్టేట్ సెక్రెటరీగా నియమించడం విశేషం. అవినీతి లేని సమాజ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. తనను రాష్ట్ర సెక్రటరీగా నియమించి గుర్తింపు ఇచ్చిన హ్యూమన్ రైట్స్ నేషనల్ చైర్మన్ అండ్ ఫౌండర్ జ్యోతీశ్వర్ రెడ్డి, సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

# కాంట్రాక్ట్ నర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

**- ఏపీ నర్సెస్ స్ట్రగుల్ కమిటీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ స్వచ్ఛంద ప్రసాద్**

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : దశాబ్ద కాలం పైగా వైద్యశాఖలో కాంట్రాక్ట్ నర్సింగ్ ఉద్యోగులుగా జీవనాన్ని వెల్లదీస్తున్న కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సుల జీవితాలు నూతన ప్రభుత్వంలోనైనా మారాలని ఆంధ్రప్రదేశ్ నర్సెస్ స్ట్రగుల్ కమిటీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ స్వచ్ఛంద ప్రసాద్ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్‌ను కోరారు. ఈ మేరకు శుక్రవారం నారా లోకేష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛంధ ప్రసాద్ మాట్లాడుతూ అఖండ మెజారిటీతో అత్యధిక సీట్లు సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్న నారా చంద్రబాబు నాయుడుకి, కొణిదెల పవన్ కళ్యాణ్‌కి ఆంధ్రప్రదేశ్ నర్సస్ స్ట్రగుల్ కమిటీ తరపున శుభాకాంక్షలు తెలిపారు. గత ప్రభుత్వం ఉద్యోగులను పెట్టిన ఇబ్బందులే ఓట్ల రూపంలో ప్రజలు ప్రజా తీర్పు నిచ్చారని, ప్రస్తుతం ఏర్పాటు కాబోతున్న ప్రభుత్వం కాంట్రాక్టు నర్సింగ్ ఉద్యోగుల పట్ల సానుభూతితో వ్యవహరించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కొణిదెల పవన్ కళ్యాణ్‌పై నారా లోకేష్‌పై తమకు సంపూర్ణ నమ్మకం ఉందని, ఎన్నికలకు ముందే నారా లోకేష్ దృష్టికి కాంట్రాక్టు నర్సింగ్ అధికారుల సమస్యలను తీసుకెళ్లగా తమ ప్రభుత్వం రాగానే నర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారన్నారు. దశాబ్ద కాలంగా పరిష్కారం కాని సమస్యలను ఈ ప్రభుత్వ నెరవేరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా డిఎంఈ, వైద్య విధాన పరిషత్, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ జాతీయ ఆరోగ్య మిషన్ కింద దాదాపు 11,500 మంది నర్సింగ్ స్టాఫ్ విధులు నిర్వహిస్తున్నారని, వారందరిని రెగ్యులర్ చేసి వైద్యశాఖపై చిత్త శుద్ధి నిరూపించుకోవాలి కోరారు. గత ప్రభుత్వ సమయంలో కరోనా వస్తే రోగులను కాపాడే ప్రయత్నంలో ప్రాణాలు కోల్పోయిన కాంట్రాక్టు నర్సింగ్ ఉద్యోగుల కుటుంబాలను గత ప్రభుత్వం పక్కన పెట్టిందని, కానీ తెలంగాణలో రాష్ట్ర నూతన ముఖ్య మంత్రి వైద్య సేవలలో నర్సింగ్ ఉద్యోగుల ప్రాధాన్యత గుర్తించి దాదాపు 7 వేల పైన రెగ్యులర్ స్టాఫ్ నర్సుల పోస్టులు విడుదల చేసి సరికొత్త అధ్యాయానానికి నాంది పలికినట్లు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ నూతన ప్రభుత్వం కూడా వైద్య శాఖలో కీలకం అయినా కాంట్రాక్టు స్టాఫ్ నర్సులను రెగ్యులర్ చేసి మరో కొత్త చరిత్రకి శ్రీకారం చుట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నర్సస్ స్ట్రగుల్ కమిటీ రాష్ట్ర నాయకులు మనీషా, వాసు, సుధా, భారతి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కూటమి గెలుపులో బీసీల పాత్ర కీలకం

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు**

విశాలాంధ్ర-మంగళగిరి : ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో బీసీలకు తీరని అన్యాయం జరిగిందనే ఎన్డీఏ కూటమికి బీసీ సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు ఇచ్చి కూటమి గెలుపులో భాగస్వామ్యం చేసిందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు అన్నారు. శుక్రవారం మంగళగిరిలోని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో సార్వత్రిక ఎన్నికల్లో కూటమి గెలుపుపై 140 కుల సంఘాల రాష్ట్ర అధ్యక్షులు 20 బీసీ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టి సంబరాలు నిర్వహించారు. పారేపల్లి మహేష్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన కేసన శంకరరావు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలన లాగానే తమ పాలను కూడా ఉంటుందని, జగన్ నమ్మబలికితే బీసీలు ఓట్లు వేస్తే తను అధికారంలోకి వచ్చారని, అధికారంలోకి వచ్చిన తర్వాత నమ్మి వైసీపీకి ఓటు వేసిన బీసీలను నట్టేట ముంచాడని ఆయన ఆరోపించారు. బీసీలు సంఘటితంగా ఏర్పడి తమ ఓట్లతోనే కూటమికి భారీ మెజార్టీ లభించిందని, ఇది బీసీల విజయంగా భావిస్తున్నామని కేశన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కన్నా మాస్టర్, ఉడత శ్రీనివాసరావు, తిరువీధుల కిరణ్, కాగితాల స్వాతి గౌడ్, అన్నవరపు నాగ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో అన్నదానం

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వారి దేవస్థానంలో శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అమావాస్యను పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు మాట్లాడుతూ శివాలయంలో ప్రతి నెలలో అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు కర్నాటి శివ సత్యనారాయణ, నంగళం ప్రసాద్, జూట్రు ఏడుకొండలు, కటారి విష్ణుమూర్తి, గూండా రామాంజనేయులు, దుంపల సోములు, దామర్ల వీరాస్వామి, నాగరాజు, ఖగ్గా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిమ్స్ డైరెక్టర్‌తో ఎస్ఆర్ఎం బృందం భేటీ

**- పరిశోధనా రంగ ప్రాజెక్టులుపై పరస్పర చర్చలు**

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరిలోని అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్) డైరెక్టర్ డాక్టర్ మదబానందకర్‌తో ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ బృందం శుక్రవారం భేటీ అయ్యింది. ఏడాది కిందట ఎయిమ్స్, ఎస్ఆర్ఎం వర్సిటీల నడుమ బోధన, పరిశోధనలకు సంబంధించి జరిగిన ఎంఓయూ గురించి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ ఆరోరా ప్రస్తావించారు. ఎంఓయూ ద్వారా తీసుకున్న నిర్ణయాలను అమలుపరిచేందుకు ఎయిమ్స్ సహకారం అవసరమని, కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకుని ముందుకు వెళ్లాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ బయోలాజికల్ సైన్స్ ప్రొఫెసర్ డాక్టర్ జయశీలన్ మురుగయ్యన్ ఎస్ఆర్ఎం వర్సిటీ స్వరూపాన్ని తెలియజేస్తూ, పరిశోధనలకు సంబంధించిన అంశాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. యూనివర్సిటీలో జరుగుతున్న పరిశోధనల పురోగతిని వైస్ ఛాన్సలర్ మనోజ్ కుమార్ వివరించారు. ఎస్ఆర్ఎం వర్సిటీ చేపట్టే రీసెర్చ్ ప్రాజెక్టులు, అవుట్ రీచ్ ప్రోగ్రామ్స్, వర్క్ షాప్స్, ఇన్నోవేషన్స్ వంటి అంశాల్లో రెండు సంస్థలు పరస్పర సహకారం అందించుకోవాలని కోరారు. దీనికి ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ మదబానందకర్ సమ్మతించి అవసరమైన సూచనలు చేశారు. ఎయిమ్స్ డైరెక్టర్తో పాటు డిప్యూటీ డైరెక్టర్ శశికాంత్, డాక్టర్ శ్రీమంత కుమార్ దాస్, డాక్టర్ దీప్తి, డాక్టర్ ఆరతిగుప్తా, ఎస్ఆర్ఎం వర్సిటీ డీన్ డాక్టర్ సినీ టామి, ప్రొఫెసర్లు మహేశ్ కుమార్ రవ్వా, డాక్టర్ కేపీ సునీత పాల్గొన్నారు.

## ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరాలు

విశాలాంధ్ర-రొంపిచర్ల : మండలంలో సంతగుడిపాడు, రొంపిచర్ల గ్రామ శాఖా గ్రంథాలయాలలో గత నెల 15 నుండి నిర్వహించబడుతున్న వేసవి విజ్ఞాన శిబిరములు శుక్రవారంతో ముగిసాయి. ఈ సందర్భంగా ఆయా శాఖా గ్రంథాలయాలలో జరిగిన ముగింపు సమావేశములలో విద్యార్థులకు గ్రంథాలయాల ఆవశ్యకత గురించి వివరించారు. విద్యార్థులు ఖాళీ సమయాల్లో గ్రంథాలయాలకు వచ్చి పుస్తక పఠనం అలవర్చుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన క్విజ్, క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అదేవిధంగా వేసవి విజ్ఞాన శిబిరాలకు హాజరైన ప్రతి విద్యార్థికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖా గ్రంథాలయాధికార్లు కె.వెంకట్రావు, జి. సుబ్బారావు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అమరావతిలో జంగిల్ క్లియరెన్స్ పనులు ప్రారంభం

విశాలాంధ్ర-తుళ్లూరు : ఐదేళ్లుగా పిచ్చిమొక్కలు, కంపతో అడవిని తలపిస్తున్న రాజధాని అమరావతిలో పిచ్చి మొక్కలు, కంప తొలగించే పనులు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ-3, ఎన్-14 జంక్షన్‌లో పనులు ప్రారంభించారు. రోడ్డుకి ఇరువైపులా 50 మీటర్లు తొలగించాలని సీఆర్‌డీఏ అధికారులు తెలిపారు. ఐదేళ్లుగా పిచ్చి మొక్కలు, కంప పెరిగి అమరావతి ప్రాంతం అడవిని తలపిస్తోంది. వైసీపీ ప్రభుత్వం అమరావతి రాజధాని నిర్మాణ పనులను నిలిపి వేయడంతో అభివృద్ధి కుంటుపడింది. రైతుల ప్లాట్లలో, సీడ్ యాక్సెస్, కనెక్టివిటీ రహదారుల పక్కన కంప చెట్లు పెరిగి పోయాయి. రాయపూడిలోని ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు భవన సముదాయాల ముందు నుంచి హైకోర్టుకు వెళ్లే రహదారి పక్కన పిచ్చి కంప పెరిగి రోడ్డు మీదకు వచ్చి ఇబ్బంది కరంగా మారింది. రాజధానిలో 12 కనెక్టివిటీ రోడ్లు పక్కన పిచ్చికంప పెరిగి దర్శన మిస్తోంది. కూటమి గెలిచి అధికారం చేపట్టనుండడంతో సీఆర్‌డీఏ అధికారుల్లో చలనం మొదలైంది. ఉద్దండ రాయునిపాలెంలో ప్రధాని మోడీ అమరావతి రాజధాని నిర్మాణానికి శంకుస్థాపన చేసిన శిలాఫలకం, పరిసర ప్రాంతాలలో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు, కంపను సీఆర్‌డీఏ అధికారులు తొలగించే పనులు చేపట్టారు. పారిశుధ్య కార్మికులు అక్కడ పిచ్చి చెట్లు, కంపను తొలగించి శుభ్రం చేశారు. రహదారులకు ఇరుపక్కల ఉన్న కంపను కూడా జేసీబీలతో తొలగించే కార్యక్రమానికి అధికారులు శ్రీకారం చుట్టారు.

## మాధవి దంపతులను మర్యాదపూర్వకంగా కలసిన బొల్లా

విశాలాంధ్ర-పామూరు : కడప శాసనసభ్యులు మాధవి, శ్రీనివాస్ రెడ్డి లు శుక్రవారం సాయంత్రం అమరావతి వెళుతూ మార్గమధ్యం పామూరు లోని కందుకూరు రోడ్డులోని మహాలక్ష్మి మిల్క్ డైరీ నందు కొద్దిసేపు ఆగడం జరిగింది. టిడిపి యువ నాయకులు ఎంపీటీసీ బొల్లా నరసింహ చౌదరి మర్యాదపూర్వకముగా కలిసి అభినందనలు తెలిపారు.

## వేగేశనకు పీటీఆర్ ఘన సన్మానం

విశాలాంధ్ర - కర్లపాలెం : బాపట్ల ఎమ్మెల్యేగా వేగేశన నరేంద్రవర్మ గెలిచిన అనంతరం తొలిసారి కర్లపాలెం ఆత్మీయ సమావేశానికి వచ్చిన వేగేశనకు కర్లపాలెంకు చెందిన పిట్టు తిరుమలరెడ్డి (పీటీఆర్) భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు. ఎంతోమందికి ఉపాధి కల్పించి మరెందరికో మార్గదర్శకంగా ఉన్న మా నాయకుడు వేగేశన అంటూ నినాదాలు చేశారు. జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్‌రెడ్డి, పిట్టు వసంతరెడ్డిలను సన్మానించారు.

## మనోహర్‌కు, అరవిందబాబుకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో విజయ దుందుభి మోగించిన జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌ను గుంటూరు పార్లమెంటరీ కాపునాడు అధ్యక్షులు మిర్యాల గోపి కుమార్, గుంటూరు తూర్పు నియోజకవర్గం అధ్యక్షులు బండి రామప్రభు, దేగల వెంకటేశ్వరరావు, కాపు నాయకులు ప్రసాదరావు, కావూరి విజయ్‌చంద్, కేఎస్‌ఆర్ గ్రూప్ ఆఫ్ నర్సింగ్ ఇన్‌స్టిట్యూషన్స్ కారసాని వెంకట్ తెనాలిలోని వారి కార్యాలయంలో నందు మర్యాదపూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా గుంటూరు జిల్లా కాపునాడు పార్లమెంటరీ తరపున నరసరావుపేట టీడీపీ ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబును మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మిర్యాల గోపి కుమార్ మాట్లాడుతూ రాజకీయ పరంగా భవిష్యత్‌లో ఈ ఇరువురు ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## నేడు ఉచిత మహిళ కుట్టు శిక్షణా శిబిరం ప్రారంభం

విశాలాంధ్ర-పెదనందిపాడు : స్థానిక తెళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) వారి సహకారంతో నిర్వహిస్తున్న రెండవ బ్యాచ్ ఉచిత మహిళ కుట్టు శిక్షణ శిబిరం నేడు ప్రారంభం కానుందని విజ్ఞాన కేంద్రం కన్వీనర్ దొప్పలపూడి రమేష్ బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాలలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ శిబిరాన్ని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. ఆసక్తి ఉన్న మహిళలు ఈ శిక్షణ శిబిరాన్ని వినియోగించుకొని స్వయం ఉపాధి పొందటానికి ప్రయత్నించాలని ఆయన విజ్ఞప్తి చేశారు

## తప్పు చేస్తే ఇబ్బందులు తప్పవు

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : తప్పు చేసిన ప్రతి ఒక్కరూ కూడా చట్టపరంగా, న్యాయపరంగా వాళ్ళకి ఇబ్బందులు తప్పవని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ ఐదు సంవత్సరాల పాలన తర్వాత టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు చాలా సంతోషంగా ఉన్నాయని, అధికారంలోకి రావటంతో బాధ్యతలు పెరిగాయని, ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని మేము బాధ్యతగా అందరూ కూడా కలిసికట్టుగా అభివృద్ధి వైపు గురజాల నియోజవర్గాన్ని తీసుకెళ్తామన్నారు. మీకు జరిగిన అవమానాన్ని దృష్టిలో పెట్టుకుని ఎవ్వరు కూడా వైసీపీ వాళ్లపై గానీ, ఎవ్వరిపైన మీరు దాడులకు పాల్పడవద్దని సూచించారు. ఎవ్వరు కూడా ఇతరుల వ్యాపారాల్లో జోక్యం చేసుకోవద్దని, నియోజకవర్గంలో మీకు ఎవ్వరి నుంచైనా ఇబ్బందులు ఉంటే దయ చేసి నా నెంబర్‌కు కాల్ చేయాలని కోరారు. ఎన్నికల వరకే రాజకీయాలు అని, ఎన్నికల తర్వాత నియోజకవర్గ ప్రజలందరూ నా కుటుంబ సభ్యులేనన్నారు. తప్పకుండా ఎవరూ ఏ అవసరం ఉన్నా నియోజకవర్గ అభివృద్ధికి సంప్రదించవచ్చని, ఎటువంటి ఆందోళన కూడా ప్రత్యర్థ పార్టీలు పడాల్సిన పని లేదన్నారు. దయచేసి మీరందరూ కూడా సంయమనంతో ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## విజ్ఞానాన్ని అందించేదే గ్రంధాలయాలు

- అమరావతి గ్రంధాలయ ఇన్‌ఛార్జ్ వెంకాయమ్మ

విశాలాంధ్ర-అమరావతి : విజ్ఞానాన్ని..వినోదాన్ని ఆరోగ్య వంతమైన పరిజ్ఞానాన్ని అందించేందుకు గ్రంథాలయ సంస్థ ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరాలు శుక్రవారంతో విజయవంతంగా ముగిసినట్లు అమరావతి శాఖ గ్రంథాలయ ఇన్‌ఛార్జ్ ఎం. వెంకాయమ్మ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన అమరావతిలోనే శాఖ గ్రంథాలయంలో మే 15వ తేదీ నుండి ఈ నెల 7వ తేదీ వరకు నిరంతరం విద్యార్థినీ, విద్యార్థులకు వేసవి శిక్షణ తరగతులలో భాగంగా విద్యార్థులకు సైన్స్ పరిజ్ఞానంతో పాటు డ్రాయింగ్, యోగా, కూచిపూడి, నృత్యం, సూర్య నమస్కారములు, ధ్యానం, ప్రాణాయామము తదితర అంశాలపై వివిధ శాఖలకు చెందిన అధ్యాపకులు విద్యార్థినీ, విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమరావతి తహశీల్దార్ ఏ వి రమణ, అమరావతి అమర లింగేశ్వరస్వామి దేవాలయ కార్యనిర్వహణ అధికారి ఏ గోపిశర్మ, ఆర్‌వివిఎన్ కళాశాల కరస్పాండెంట్ చేకూరి జాజిబాబు తదితరులు విద్యార్థినీ, విద్యార్థుల భవిష్యత్తుపై మాట్లాడారు. అనంతరం శిక్షణ తరగతుల సందర్భంగా మెరుగైన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమాన్ని అమరావతి శాఖ గ్రంథాలయ ఇన్‌ఛార్జ్ ఎం. వెంకాయమ్మ పర్య వేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రంధాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కూటమి విజయంతో చారిత్రాత్మక తీర్పు

-దాసరి శివనాగేంద్రం

విశాలాంధ్ర-తాడేపల్లి : రాష్ట్రంలో జనసేన పోటీ చేసిన అన్ని స్థానాల్లో విజయం సాధించి సంచలన విజయాన్ని సొంతం చేసుకుందని జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ నాయకులు దాసరి శివనాగేంద్రం అన్నారు. శుక్రవారం సాయంత్రం వడ్డేశ్వరంలోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పోటీ చేసిన చాలా నియోజకవర్గాల్లో పవన్ కళ్యాణ్‌ను నమ్మి పవన్‌పై అభిమానంతో అభిమానులు ఓట్లు వేసి కూటమిని గెలిపించుకోవడం జరిగిందన్నారు. ఏపీ ప్రజలు కూటమి విజయంతో చారిత్రాత్మక తీర్పు ఇచ్చారని అన్నారు. టీడీపీ, బీజేపీ, జనసేన పొత్తుకు ప్రత్యక్షంగా, పరోక్షంగా పవన్ కళ్యాణ్ కారణం కాగా ఆ పొత్తే ఈ ఎన్నికల్లో కూటమిని గెలిచిందని అన్నారు. సినిమా రంగంలో, పాలిటిక్స్‌లో సక్సెస్ అయిన అతికొద్ది మందిలో పవన్ కళ్యాణ్ ఒకరిగా నిలిచారని కొనియాడారు.

## ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర జనరల్ సెక్రటరీగా ముదిగొండ

విశాలాంధ్ర-తాడేపల్లి : ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి స్టేట్ జనరల్ సెక్రటరీగా తాడేపల్లి సంజీవ్ నగర్‌కి చెందిన ముదిగొండ ప్రకాష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం తాడేపల్లి మున్సిపల్ కార్యాలయం అంబేద్కర్ విగ్రహం ఎదుట రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి అధ్యక్షులు బుల్లా రాజారావు ముదిగొండ ప్రకాష్‌కి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ముదిగొండ ప్రకాష్ మాట్లాడుతూ నాకు ఈ పదవి ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ హక్కుల కోసం వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మణి కుమార్, కొల్లి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాలకృష్ణకు అభినందనలు

విశాలాంధ్ర - యద్దనపూడి : తెలుగుదేశం పార్టీ హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణకు సినీ దర్శకులు అనిల్ రావిపూడి, తండ్రి రావిపూడి బ్రహ్మయ్య మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.హిందూపురం నుంచి బాలకృష్ణ మూడోసారి 30,600 అత్యధిక మెజార్టీతో విజయం సాధించి,హ్యాట్రిక్ సాధించుటతో హైదరాబాద్‌లో ఆయన నివాసంలో కలిసారు.అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన భగవత్ కేసరి సినిమాలో బాలకృష్ణతో కలిసి బ్రహ్మయ్య ఒక సన్నివేశంలో నటించారు.

## ఎమ్మెల్యే మాధవిని కలిసిన కృష్ణ చైతన్య

విశాలాంధ్ర - అద్దంకి : గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి,జనసేన,బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా గళ్ళ మాధవిని భారీ మెజారిటీతో విజయం సాధించిన సందర్భంగా శుక్రవారం గుంటూరు పట్టణంలోని మాధవి స్వగృహంలో టీడీపీ యువ నాయకులు బాచిన కృష్ణ చైతన్య ఎమ్మెల్యే మాధవిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## విత్తన విక్రయదుకాణాల తనిఖీలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : విత్తనాల దుకాణాలపై ఇంటర్నల్ స్క్వాడ్ అద్దంకి ఏడిఏ ధనరాజు చీరాల మండలం టౌన్ లో ఉన్న విత్తన విక్రయ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.తనిఖీలలో భాగంగా రికార్డులను పరిశీలించారు.విత్తనాల లైసెన్స్ కచ్చితంగా పొంది ఉండాలని, దుకాణాలలో విత్తనాలు కొనే రైతులకు రసీదు ఇవ్వాలని,లైసెన్స్ పొందిన విత్తనాలు మాత్రమే అమ్మాలని దుకాణదారులకు తెలిపారు.బిల్లు బుక్కు స్టాక్ రిజిస్టర్లు రిజిస్టర్ చేయించుకోవాలని,మండల వ్యవసాయ అధికారి, ఏడిఏల ద్వారా వాటిని సర్టిపై చేయించుకోవాలన్నారు.నకిలీ విత్తనాలు అమ్మినట్లయితే విత్తన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో చీరాల మండల వ్యవసాయ అధికారి ఐ. సుమతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కూటమి విజయం చారిత్రాత్మకం

విశాలాంధ్ర - నిజాంపట్నం : సార్వత్రిక ఎన్నికల్లో కూటమి సాధించిన విజయం చారిత్రాత్మకమని జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య, టీడీపీ సీనియర్ నాయకులు బొమ్మిడి రామకృష్ణ అన్నారు.సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ,జనసేన,బీజేపీ కూటమి ఘన విజయం అలాగే రేపల్లె ఎమ్మెల్యేగా అనగాని సత్యప్రసాద్ భారీ మెజారిటీతో హ్యాట్రిక్ విజయం సాధించిన సందర్భంగా శుక్రవారం నిజాంపట్నంలోని కనకదుర్గమ్మ అమ్మవారిని వారు దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు పాలన స్వర్ణ యుగం కానుందని చెప్పారు. .వైఎస్ జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనకు విసిగిపోయిన ప్రజలు ఎన్డీఏ కూటమికి కనీవిని ఎరుగని విజయాన్ని అందించడం ఆనందంగా ఉందన్నారు.

## 29న జాతీయ లోక్ అదాలత్

విశాలాంధ్ర-మాచర్ల : స్థానిక మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో ఈ నెల 29న జాతీయ లోక్ అదాలత్ జరుగనున్నట్టు అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీరామ్ శ్రీనివాస్ కళ్యాణ్ తెలిపారు. శుక్రవారం జడ్జి శ్రీనివాస్ కళ్యాణ్ మాట్లాడుతూ ఈ వేదిక ద్వారా రాజీ పడదగిన సివిల్, భరణం, గృహ హింస, బ్యాంకు, క్రిమినల్ వంటి కేసులను పరిష్కరించు కోవచ్చున నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఆశ్చర్యపరిచే విధంగా ప్రజాతీర్పు

### - రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు

విశాలాంధ్ర - రేపల్లె : సార్వత్రిక ఎన్నికల ఫలితాలు ఆలోచన ఆశ్చర్యపరిచే విధంగా ప్రజల తీర్పు ఇచ్చారని బాపట్ల జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు,రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు.శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు కాలంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలు లబ్ది పొందినప్పటికీ ఎన్నికల ఫలితాలు ప్రజల తీర్పు ఆశ్చర్యపరిచే విధంగా ఆలోచనాత్మకంగా ఉన్నాయని ఆయన అన్నారు.అధికారం శాశ్వతం కాదు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని పదేపదే ఆయన ప్రస్తావించారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో పార్టీ పునర్ వైభవం వచ్చే విధంగా కలిసికట్టుగా అందరూ కృషి చేస్తామని ఆయన అన్నారు.ప్రశాంతంగా ఉన్న రేపల్లె నియోజకవర్గ గ్రామాల్లో టీడీపీ నాయకులు,కార్యకర్తలు వైసీపీ నాయకులపై అసాంఘిక చర్యలకు పాల్పడుతూ రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించడం సరైన పద్ధతి కాదని, వైసీపీ నాయకులు సంయమనంగా ఉండాలని వైసీపీ శ్రేణులకు మోపిదేవి విజ్ఞప్తి చేశారు .రేపల్లె నియోజకవర్గం ప్రశాంత వాతావరణం లో ఉండే విధంగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు, వ్యవహరించాలని శాంతియుత జీవనం సాగే విధంగా నాయకులు కార్యకర్తలు గ్రామాల్లో ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ కట్ట మంగ,వైస్ చైర్మన్ గుజర్లమూడి ప్రశాంత్ కుమార్,తూనుగుంట్ల విశ్వనాథ గుప్తా,వైసీపీ నాయకులు గడ్డం రాధాకృష్ణమూర్తి, చిమట బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల జీవితాలకు బాగు చేద్దాం

### - ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు

విశాలాంధ్ర - మార్టూరు : మార్టూరు మండలం ఇసుక దర్శి ఏలూరి క్యాంపు కార్యాలయానికి పర్చూరు నియోజకవర్గ అధికారులు ఉద్యోగులు క్యూకట్టారు. పర్చూరు నియోజకవర్గానికి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలుపొంది చరిత్ర సృష్టించిన ఏలూరిని కలిసి శాలువాలు పూలమాలతో ఆరు మండలాల అన్ని శాఖల అధికారులు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఆరు మండలాలకి సంబంధించిన రెవెన్యూ అధికారులు ఎంపీడీవోలు వెలుగు ఏ.పీ.ఎంలు పోలీస్ శాఖ అధికారులు పంచాయతీరాజ్ శాఖ అధికారులు ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులు హౌసింగ్ డిపార్ట్మెంట్ అధికారులు,అన్ని శాఖల డిపార్ట్మెంట్ల అధికారులు ఏలూరిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఏలూరి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం కుక్కలు చింపిన విస్తరిలా తయారైందని ఎక్కడ అభివృద్ధికి నోచుకోని ఆంధ్రప్రదేశ్‌ని మరల గాడిలో పెడతామన్న ప్రజలను నమ్మకాన్ని నిలబెడుతూ చంద్రబాబు నాయుడు దిశ నిర్దేశంలో మనమందరం కలసి పనిచేయాలని హితవు పలికారు. కూటమి నిర్దేశించిన సూపర్ సిక్స్ పథకాలను అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేసి వారి ఆర్థిక అభివృద్ధికి దోహదపడాలని దానికి అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని నిర్దేశించారు. మార్టూరు మండలం ఇసుక దర్శి ఏలూరి క్యాంపు కార్యాలయంలో తెదేపా కార్యకర్తలు, నాయకులు, అభిమానులు,జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు వేలాదిగా క్యాంపు కార్యాలయానికి తరలివచ్చి పర్చూరు నియోజకవర్గం హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేసిన ఏలూరిని కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.అభిమానుల తాకిడితో క్యాంపు కార్యాలయం కిటకిటలాడింది.

# అసత్యప్రచారాన్ని ఖండించిన డీఎస్పీ

విశాలాంధ్ర - మార్టూరు : స్థానిక తండాకు చెందిన మూడావత్ బాలాజీ నాయక్ 53 మృతిపై అసత్య ప్రచారాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయని దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని బాపట్ల డిఎస్పి సిహెచ్ మురళీకృష్ణ అన్నారు.శుక్రవారం మార్టూరు పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్టూరు తండాకు చెందిన మూడావత్ బాలాజీ నాయక్ అనే వ్యక్తి కుటుంబ కుటుంబ కలహాల నేపథ్యంలో 15 సంవత్సరాల క్రితం భార్యాభర్తలు ఇరువురు విడిపోయారన్నారు. మృతుడికి కుమారుడు కుమార్తె ఉన్నారని తెలిపారు. విడిపోయినప్పటి నుండి తాగుడుకు బానిసై రోజు మార్టూరు వచ్చి సాయంత్రం మద్యం సేవించి కూరలు పెరుగు తీసుకొని ఇంటికి వెళుతూ జీవనం సాగిస్తున్నాడన్నారు. 5వ తేదీ సాయంత్రం ఎప్పటిలాగే మార్టూరుకు వచ్చి మద్యం సేవించి తిరుగు ప్రయాణంలో వర్షం పడటంతో ప్రమాదవశాత్తు వర్షంలో జారిపడి మృతి చెందారన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేశామని పేర్కొన్నారు. కేసు నమోదు చేయడానికి మృతుడి ఒంటిపై ఎలాంటి రక్తపు గాయాలు లేవని పోస్టుమార్టం అనంతరం రిపోర్టు ప్రకారం తదుపరి సమాచారం తెలుసుకొని వివరాలు వెల్లడిస్తామన్నారు. మీడియా ప్రతినిధులు ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు పోలీసు వారి వద్ద నుండి సమాచారం సేకరించి కథనాలు ప్రచురించాలని విజ్ఞప్తి చేశారు.ప్రజలను భయభ్రాంతులను చేసే శాంతి శాంతి భద్రతలకు సమస్య సృష్టించే పోలీస్ శాఖకు భంగం కలిగించే అవాస్తవ ప్రచారాలు వార్తలు ప్రచురించ వద్దని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో సిఐ రాజశేఖర్ రెడ్డి ఉన్నారు.

## నక్కా ఆనందబాబుకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర - బాపట్ల : ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో విజయదుందుభి మోగించిన వేమూరు నియోజకవర్గం శాసనసభ సభ్యులు నక్కా ఆనందబాబుకు బాపట్ల జిల్లా టీడీపీ అధ్యక్షులు సలగల రాజశేఖర్ బాబు,బాపట్ల పార్లమెంటు ప్రధాన కార్యదర్శి తానికొండ దయాబాబు శుక్రవారం ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.రాబోవు మంత్రివర్గంలో చోటు దక్కుతుందని డెల్టా ప్రాంతం అభివృద్ధి చేయాలని వారు ఆకాంక్షించారు.

## ఎన్డీఏ కూటమికి ప్రజలు పట్టం కట్టడం సంతోషకరం

విశాలాంధ్ర - బాపట్ల : ఎన్డీఏ కూటమికి ప్రజలు పట్టం కట్టడం సంతోషదాయకమని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నర్రా వెంకట సర్వేశ్వరరావు అన్నారు.శుక్రవారం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 2024 సాధారణ ఎన్నికల్లో రాష్ట్రంలో నియంత జగన్మోహన్ రెడ్డి పాలనకు ప్రజలు చమర గీతం పాడారన్నారు.బాపట్ల అసెంబ్లీ జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం నాయకులు వేగేశన నరేంద్ర వర్మ 28 వేల పైచిలుకు మెజార్టీతో శాసనసభ్యులుగా ప్రజలు గెలిపించడం హర్షదాయకమన్నారు.దాదాపు 20 సంవత్సరముల తర్వాత తెలుగుదేశం పార్టీ బాపట్ల అసెంబ్లీ స్థానాన్ని కైవసం చేసుకోవడం చూస్తే వేగేశన నరేంద్ర వర్మ నాయకత్వాన్ని బాపట్ల నియోజకవర్గ ప్రజలు ఎంత బలంగా కోరుకున్నారో తేట తెల్లం అవుతుందన్నారు.బాపట్ల పార్లమెంటు విజేతగా ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్‌కు నర్రా వెంకట సర్వేశ్వరరావు తదితరులు అభినందనలు తెలియజేశారు.